# ఒంటిగా

* శ్రీమతి క్రొవ్విడి ప్రేమకుమారి *

మా నాన్నగారు ఏవో పాటలు పాడుకుంటున్నారు. ఆ పాటలు కొన్ని నాకు ఎంతో బాగుంటాయి కొన్ని నాకు అర్థం తెలియవు కాని బాగుంటాయి మా నాన్నగారు పాడే పాటల్లో ఏవో కథలు స్ఫురిస్తాయి కథలంటే నాకు చాలా ఇష్టము

నిన్న సాయంకాలం మా నాన్నగారు "ఒంటిగా ఉయ్యాల లూగితివా, నా ముద్దు కృష్ణా! జంటగా నను ఎల్ల తగదోయీ' అనే పాట పాడుతున్నారు

'శ్రీ కృష్ణుడు ఒంటిగా ఉంటాడా నాన్నా! రాధా, గోపికలూ ఎప్పుడూ అతనితో ఉంటారుగా" అన్నాను



శ్రీమతి క్రొవ్విడి ప్రేమకుమారి



శ్రీమతి టి రాధావసత (దీశాంటరి కథ వ్రాసిన ఆమె)

"ఓరి కన్నతండ్రి! మంచి ప్రశ్న వేశావు వాళ్ళందరూ కూడా ఉన్నా! భగవంతుడు ఎప్పుడును ఒంటిగానే ఉంటాడు" అన్నారు మా నాన్న

*　　*　　*

భగవంతుడేమిటి మనం అందరమూ ఒంటిగానే ఉంటాము మా డాక్టరుగారి అమ్మాయి ఒంటిగానే మా సునందా ఒంటిగానే మా నవనీతా ఒంటిగానే మా అక్కా ఒంటిగా, మా పాపవదినా ఒంటిగానే, మా ఇంటికి పనిచెయ్యడానికివచ్చే అవ్వ కూతురు ఒంటిగానే ఉన్నట్లు కనబడుతుంది

ఒంటిగావుంటే పద్యాలూ పాటలు పుట్టుకొస్తాయి. ఎన్నో బొమ్మలు కనబడతాయి మా యింటికి ఎదురుగా చెట్టుకిందవున్న బిచ్చపు మనిషి ఎంతో ఒంటిగా ఉంటుంది ఆ అమ్మాయికి ఎన్నో పాటలు వస్తాయి కాబోలు

"ఓ రాజా ఏ దేశ మెళ్ళినావురా!
నీరాణి ఈ అడవిలోన వదలిపెట్టి రాజా!"

పాపం ఆ అమ్మాయి ఎంత ఒంటిగా ఉంటుందో!

ఆ అమ్మాయికి బొమ్మలు కనపడతాయా! ఎప్పుడూ ఈతాకు బుట్టలు, ఖర్జూరపు ఆకు బుట్టలూ అల్లుతూ ఉంటుంది

ఎప్పుడూ పాటలు పాడుతూ ఉంటుంది

"ఎదురుగా మేడపై ఎక్కింది భామా
నుదురుమీదా చెదురుముంగురులు మూడు"

అని నా మీద పాట పాడింది నా కెంతో సంతోషం వచ్చి, మా అమ్మగారి పాత రవికె ఒకటి ఇచ్చాను

* * *

మేమంతా ఆంజనేయ స్వామి గుడికి వెడితే, అక్కడవున్న బిచ్చగాళ్ళలో యీ అమ్మాయి ఒక్కత్తే! నే నిచ్చిన మా అమ్మ రవికె తొడుక్కొని ఉంది పాపం ఆ బీదవాళ్ళకు ఒకళ్ళకీ మంచిబట్టలు లేవు అన్నీ చిరుగులే! మాసి ముద్దలై వాసన వేస్తున్నాయి

నేను ఒంటిగా అయి పోయాను "ఒంటిగా ఉయ్యాలలూగే కిట్టమ్మకు బట్టలు అక్కరలేదు వీళ్ళందరికి వద్దా! కిట్టమ్మా? అనే ఆలోచన వచ్చింది ఆంజనేయులకు ఒక్కపొట్టిలాగు చాలు ఆడవాళ్ళయిన ఈ బిచ్చపు అవ్వలకు చీరలు వద్దూ?

వీళ్ళు తలలు దువ్వుకోరు పువ్వులు పెట్టుకోరు హనుమంతునికి ఇచ్చే నెయ్యి, మా యింటి కెదురుగానున్న బిచ్చపు అవ్వ కిచ్చా! ఆ అమ్మాయి ఆ నెయ్యినాకి తినివేసి ఉట్టి రావి ఆకు తలకు రాసుకుంది హనుమంతుడికి ఇచ్చే పూలదండ ఆ అమ్మాయికే ఇచ్చా! ఆ అవ్వ అవి తలలో పెట్టుకుంది.

ఆ నెయ్యి హనుమంతుడు తిన్నట్టే! ఆ పువ్వులూ ఆ దేవుడి తల్లో పెట్టినట్లే!

* * *

ఆ మర్నాడు ఆ బాలిక మా ఇంటికి ఎదురుగా ఉంది ఎప్పుడయినా స్నానం చేస్తుందా? ఒంటిగాఉన్న శ్రీ కృష్ణుడు స్నానం చెయ్యడూ? పాలల్లో స్నానంచేస్తాడు

ఒంటరిగా నున్న బిచ్చగత్తెని జంటగా ఎవ్వరూ పిలవరూ?

* * *

ఆ మర్నాడే ఇంకో బిచ్చగాడు ఆ చెట్టు కిందే చేరాడు వాడు ఒంటిగానే ఉన్నాడు కాబోలు అస్తమానం ఒక కొబ్బరిచిప్ప వెదురు బొంగూ ఒంటి తీగ ఫిడేలు మీద చిన్నివిల్లు గుఱ్ఱపు వెంట్రుకల కమానుతో వాయిస్తూ పాడుకుంటూ ఉంటాడు

"ఎడతెగని బయలులోనే
ఎందుకే పోయావు పిల్లా
ఎనక తిరిగి నన్నూ
ఈడుజోడూ మనకి కుదిరినే!"

అని పాడడం సాగించాడు

ఆ బిచ్చగాడు అలాంటి కొబ్బరి చిప్పల ఫిడేళ్ళు ఎన్నో చేసి అమ్మేవాడు నేనూ రెండు అణాలకు ఒకటి కొన్నాను మా సునందా కొంది మా అక్కకొంది మా పాప వదినా కొంది మా డాక్టరుగారి సదా కొంది. సీతారామయ్య పెద్ద నాన్నగారు వాళ్ళమనమడికి ఒకటి కొన్నారు మా బావ లిద్దరూ చెరోటికొన్నారు

నేను "ఓరేయి అబ్బాయి, నువ్వు ఒంటరివాడవా" అని కేక వేసి అన్నాను

"అవునమ్మా!" అని నవ్వి ఆ భిక్షుకురాలిని చూశాడు ఆ భిక్షుకురాలు నవ్వింది.

* * *

(తరువాయి 88-వ పేజీలో)

# గీతిక

## మంగళాంబిక (గురుజాడ)

నాటి పున్నమ రేయి
కోటి వెన్నెలలోయి
మధుర భావమ్మేదో
మనసులో మెరిసింది !
నాటి

తోటలో సుమతరులు
కోటి పూవులు విచ్చె
నా బ్రతుకులో ఒక్క
నవ పరిమళము దరిసె !
నాటి

పొదరింటి ఛాయలో
సొదలాడు ఏటిదరి
దివ్య శబ్దమ్మేదో
భవ్యమయె నాలోన !
నాటి

కనువిచ్చి చూతునా
కళల సామివి నీవు
చూపు వెన్నెల ప్రేమ
రూపింప తోచావు !
నాటి

ప్రేమ వెలిగెడు మోము
ప్రియము తొణికెడి మూర్తి
నీ మ్రోల వాలగా
నీవేల నిలబడవు !
నాటి

పలుకరించెద మన్న
ప్రభు ! ఏ కడకుబోదు,
ఏల నీ దర్శనము
ఏల నీ ప్రణయమ్ము !
నాటి

ఒంటిగా నను జేసి
కంటికే కనబడవా
జంటగా నను జేర్చి
సాగవా మనదారి
నాటి

పరమ సుందరములే
పదములని ప్రభునీవి
మరచి నేమనగలన
హిమజలధి సదృశగురూ !

నాటి పున్నమ రేయి కోటి వెన్నెలలోయి
మధుర భావమ్మేదో మనసులో మెరిసింది

★

---

(86 వ పేజీ తరువాయి)

నాలుగు రోజులయింది వాళ్ళిద్దరూ పాడుకుంటూ బయలు దేరారు

"మీరు ఇప్పుడు ఒంటిగా లేరా" అని అడిగాను "లేదు తల్లీ ! మేమిద్దరము లగ్నం చేసుకున్నామండీ" అన్నారు "వాళ్ళిద్ధరూ భార్యాభర్తలయ్యారా" అని నాన్నగారిని అడిగాను "అవును తల్లీ" అన్నారు

వాళ్ళిద్ధరూ ఇప్పుడు జంటగా ఉన్నారు అయినా ఎప్పుడూ ఒంటిగానే ఉంటారా వాళ్ళు ! ఎప్పుడూ కలిసి పాడుకుంటారు

వాళ్ళు ఒంటిగా జంటగా ఉంటారు కాబోలు

ఇంతే !

★